


కవర్ స్టోరీ

# మీ ఓటు ఎవరికి!

కౌంట్ డౌన్ మొదలైంది.
ఐదు, నాలుగు, మూడు,
రెండు.. ఒకటి.
పోలింగ్ తేదీ దగ్గరపడుతున్నది.
పార్టీల ప్రచారం హోరెత్తుతున్నది.
కొత్త ఓటరుకు కొత్త ప్రశ్న.
పాత ఓటరుకు పాత ప్రశ్నే.
**ఎవర్ని గెలిపించాలి?**

పాలను లీటర్లలో కొలుస్తాం.
ప్రవాహాన్ని కూసెక్కులలో లెక్కిస్తాం.
వస్త్రాలను మీటర్లలో కొలుస్తాం.
అస్త్రాలను గురినిబట్టి గుర్తిస్తాం.
**ఓటుకు కొలమానం ఏమిటి?**

హఠాత్తుగా ఆకాశంలోంచి
ఊడిపడేవారు కొందరు.
పత్రికల్లో వార్తలకే పరిమితమైన
పేపర్ టైగర్స్ కొందరు.
సీజన్‌కో పార్టీమారే
ఊసరవెల్లులు కొందరు.
ఉద్యమ స్ఫూర్తితో పనిచేసుకుపోయే
కార్యసాధకులు కొందరు.
**ఎవరికి ఓటేయాలి?**

దేవుడి పేరు చెప్పుకొనే పార్టీలు.
ఓటర్లు ఇప్పటికే
దేవుడి దగ్గరికి పంపిన పార్టీలు.
ప్రజల్లో దేవుడిని చూసే పార్టీలు.
**ఏ పార్టీని ఎంచుకోవాలి?**

రైట్ టు ఓట్ (ఓటు హక్కు)
ఎంత ముఖ్యమో..
ఓట్ టు రైట్
(సరైన అభ్యర్థికి ఓటు)
అంతే ప్రధానం.

సమర్థుడికి వేసిన ఓటు..
ముత్యపు చిప్పలో పడిన వర్షపు బిందువు.
అసమర్థుడికి వేసిన ఓటు
అగాధంలో విసిరిన ఆణిముత్యం.
**సమర్థులెవరో, అసమర్థులెవరో గుర్తించడం ఎలా?**